# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 02 నవంబరు , 2025 | పేజీలు : 06





రైతన్నలకు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి : ఎమ్మెల్సీ సత్యం

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరస రఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు భూమిని సేకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భూనిర్వాసిత రైతులకు న్యాయం చేయా లని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. శనివారం భూమిని కోల్పోతున్న భూ నిర్వాసితులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓతో మా ట్లాడి భూమిని సేకరిస్తున్న వివరాలపై, నష్టపరిహారంపై, ఇతరత్రా విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో భూనిర్వాసితుల కమిటి ఏర్పాటు చేయగా, కాకి అమృతారెడ్డి కన్వీనర్‌గా, పోలగాని సైదు లు, చెన్నగాని సైదులు కోకన్వీనర్లుగా, మరో 12 మంది తో కమిటి ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొప్పుజు సూర్యనారాయణ, కంబాల శ్రీని వాస్, పొనుగుపాటి వాసుదేవరావు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.





## టార్పాలిన్లతో కప్పి ఉంచాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ :** కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలని, మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బంది అవుతుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం ఆమె తిప్పర్తి మండలం, చిన్న సూరారం గ్రామంలో ఐకెపి, కేతేపల్లి మండలం, ఇనుపాముల, కొత్తపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తిరిగి వర్షాలు వచ్చేందుకు అవ కాశం ఉన్న నేపథ్యంలో ధాన్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలని, వర్షం వచ్చినా తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకొని కప్పి ఉంచాలన్నారు. వర్షం లేనప్పుడు ఆరబెట్టుకుని సరైన తేమశాతం వచ్చినప్పుడు తక్షణమే తూకం వేసి మిల్లులకు పంపించాలన్నారు. ఇందుకుగాను హమాలీలు, లారీలు అన్ని సిద్ధం చేసుకోవాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కాగా ఇనుపాములలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద లారీలకు ర్యాంపు ఏర్పాటు చేయా లని, కొత్తపేటలో ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రం ఎత్తున ఉన్నందున ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఉంటే చూడాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ పత్యా నాయక్,డి ఆర్‌పైఓ శేఖర్ రెడ్డి,ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ ఉన్నారు.

## డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ

### 5లక్షల మంది హాజరు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహి స్తున్నట్లు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సభకు 5లక్షల మంది హాజరవుతున్నారని, సభ విజయవంతానికి ఈనెల 19న గద్వాలలో జీపు జాత ప్రారంభిస్తున్నా మని, 20న మిర్యాలగూడకు చేరుకుంటుందని అన్నారు. మేధావులు, విద్యా వంతులు, కవులు, కళాకారులు, యువకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. పేద ప్రజల సమస్య పక్షాన నిలబడి పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు జి.రామచంద్రు, బిల్లా కనకయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, మండల కార్యదర్శి అంజనపల్లి రామ లింగం, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్‌కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, దళిత హక్కు పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న, వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్రబోతు పద్మ, దాసర్ల దుర్గమ్మ, శాంతి, ఎస్‌కె.షమీం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** విత్తనాల కొనుగోలు, ధాన్యం అమ్మకాల విషయంలో ఎక్కడ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్‌పి కె నరసింహా రైతులకు సూచించారు. శనివారం సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను, రోడ్డు ప్రమాద స్థలాలు, భద్రత చర్యలను పరిశీలించారు. అనంతరం రోడ్డు పక్కనే ఉన్న రైతులను ఎస్‌పి పలకరించి వారి ధాన్యాన్ని రాసి పోశారు. వ్యవసాయంలో మంచి రకమైన ధాన్యాన్ని ఎంచుకొని మంచి దిగుమతి పొందాలన్నారు. జిల్లా ఎస్‌పి ఒక రైతులా ధాన్యాన్ని ఆరబెట్టడం రైతులతో ముచ్చటించడం చూసిన గ్రామస్తులు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ అండ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పోలీస్ శాఖలో పనిచేస్తూ అకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్‌పి కె నరసింహా అన్నారు. కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రాంబాబు కుటుంబానికి పోలీస్ భద్రత స్కీం యొక్క నగదు చెక్కును జిల్లా ఎస్‌పి అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీస్ భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందన్నారు. రాంబాబు కుటుంబం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, పోలీస్ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## బోర్డులకే పరిమితమైన తెలంగాణ క్రీడా ప్రాంగణం




**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను విద్యలో అంతర్భాగం చేయా లని పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచి దానిని విద్యా ప్రణాళికలో తప్పనిసరి చేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ క్రీడా పాలసీ 2025 ను అమల్లోకి తెచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది.నంది కొండ మున్సిపాలిటీ పరిధిలో గత బిఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు అధికారుల పర్యవేక్షణ లేక వెలవెలబోతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో వార్డు కు ఒక క్రీడా ప్రాంగణం ఉండాల్సి ఉండగ నంది కొండ మున్సిపాలిటీలో ఒకటో వార్డులో బీసీ గురు కుల పాఠశాల మైదానంలో ఒక క్రీడా ప్రాంగణం మూడో వార్డులోని గౌతమ బాలవిహార్ లో ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి గత ప్రభుత్వం 2.50 లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు మంజూరు చేయగా, క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చదును పేరుతో నాలుగైదు సార్లు రోలింగ్ చేసి క్రీడా ప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా కిట్ లు ఇవ్వకుండానే చేతులు దులుపుకు న్నారు. క్రీడా ప్రాంగణాలలో అవసరమైన క్రీడా సామాగ్రి, వసతులు కల్పించకుండానే అధికారుల తో కుమ్మక్కై బిల్లులు మంజూరు చేయించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ సమయంలో గౌతమ బాలవిహార్‌లోని క్రీడా ప్రాంగణంలో, ప్రభు త్వ జూనియర్ కళాశాల మైదానం లో సదరు కాం ట్రాక్టర్ రోడ్డు నిర్మాణ మెటీరియల్ ను డంపింగ్ చేసి మొత్తం పని పూర్తయిన తర్వాత క్లీన్ చేయకుండానే వెళ్లిపోవడంతో ఇప్పటికీ క్రీడా మైదానం కంకర రాళ్లతో నిండి ఉంది. సంబంధిత అధికారులు స్పం దించి క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తే వా లని స్థానిక యువత, క్రీడాకారులు కోరుతున్నారు.



## ఏడువేల పశు ఔషధాలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ ప్రాంతీయ పశు ఔషద బ్యాంకు శనివారం దాత ప్రైవేటు ఔషద కంపేనీ ఉద్యోగి 7వేల ఐదు వందల రుపాయాల ఔషదాలను జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఔషద బ్యాంకు అభివృద్దికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యా, అసిస్టెండ్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య, శాస్త్ర చికిత్స నిపుణులు సురేందర్, రాజు, చంద్రకళా పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ కోదాడ:** పట్టణ పరిధి భవానీనగర్‌లో నివాసం ఉంటున్న మండల పరిధి ఎర్రవరం గ్రామం తాజా, మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావుకు 96వ జన్మదిన శుభాకాంక్షలు శనివారం వారి గృహంలో ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి తెలిపారు.

## ఆత్మగౌరవ ర్యాలీకి తరలిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు



**ప్రజాపక్షం/ కోదాడ:** భారతదేశ ప్రదాన న్యాయ మూర్తి బి.ఆర్ గవాయిపై దాడిని నిరసిస్తు శనివారం హైద్రాబాద్ నగరంలో మంద కృష్ణమాదిగ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ఆత్మగౌరవ ర్యాలీకి కోదాడ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అధ్వర్యంలో బారీగా తరలినారు. వాహనాలకు కంభంపాటి శ్రీనివాసరావు, గంధం పాండులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన సిపిఐ నాయకులు

**ప్రజాపక్షం/ కోదాడ:** చిలుకూరు మండల పరిధిలో మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న వరిపంట పొలాలను శనివారం బేతవోలు సి.పి.ఐ గ్రామ శాఖ అధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఎకరానికి 20వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటయ్య, సహాయ కార్యదర్శి అలవాల రాజేష్, ఘోరగండ్ల ఉపేందర్, తాలూరి రామారావు, తాళ్లూరి పెద్ద మల్లయ్య, మట్టయ్య పాల్గొన్నారు.



# లోక్‌అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15న జరగనున్న ప్రత్యేక లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయవాదులు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాలు సూచించారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో న్యాయమూర్తులు విడివిడిగా సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి అధిక సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టి కృషితో పని చేయాలన్నారు. ముఖ్యంగా ప్రామీసరీ నోట్‌లకు సంబంధించిన దావాలు, చెక్‌బౌన్స్‌లకు సంబంధించిన కేసులు, కుటుంబ వివాదాల కేసులు, దాంపత్య జీవితాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి విశేష కృషి చేయాలని సూచించారు. గతంలో లాగానే ఈనెల 15న జరగనున్న లోక్‌అదాలత్‌లో కూడా ఎక్కువ కేసులు పరిష్కరింపజేసి హుజూర్‌నగర్‌ను ఉన్నత స్థాయిలో నిలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కొట్టు సురేష్, విజికె మూర్తి, రామినేని వెంకటేష్, లతీఫ్, శ్రీను నాయక్, మంత్రిప్రగడ నరసింహారావు, నాగపాష, మామిడి వెంకయ్య, సిఐ చరమందరాజు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు చౌక ధరల్లో మెటీరియల్ అందజేయాలి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా మండల సంబంధిత శాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్, ఇనుము, నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరలకు సరఫరా చేసే విధానం గురించి అధికారులు వివరించారు. అలాగే ఇటుక, రాయి, లాంటి సరుకులను చౌక ధరల్లో మెటీరియల్ అందజేయాలి అని కోరారు. అధికారులు లబ్ధిదారులు సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జె.జగన్, ఆర్ఐ జుబేరుద్దీన్, ఎంపీఓ నరసింహారావు, గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిమెంట్, స్టీల్, ఇటుక, షాపులో యజమానులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వర్షాభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

# హరితాన్ హాకతాన్ ఎకో ఛాంపియన్ 2025




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలోని యూనిటీ పీజీ కళాశాలలో తెలంగాణ జాతీయ హరిత దళం (Telangana National Green Corps) ఆధ్వర్యంలో హరితాన్ హాకతాన్ ఎకో ఛాంపియన్ 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ కాలేజీలకు చెందిన విద్యార్థులు ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలు, పరికరాలను సేకరించి పునర్వినియోగం, పునరుద్ధరణ రీసైక్లింగ్ విధానాల ద్వారా తక్కువ వ్యయంతో నూతన ఉత్పత్తులను తయారు చేసే ప్రాజెక్టులపై పోటీలు మూడు దశల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి రూ.1000 నగదు ప్రోత్సాహకాలను కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమచంద్, పి.గోవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమచంద్, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఎం.ఎస్.సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.అంబటి శ్రీనివాస్, ఏఓ పి.సునీత, హెచ్ఓడి జి.సురేష్, ఉపాధ్యాయ బృందంలోని వి.రాధ, సంపత్, నాగరాణి, యమునా, ఉమారాణి, ప్రవీణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగూరి నాగేష్ అనారోగ్యంతో మరణించారు. శనివారం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇస్తూ సామా ఫౌండేషన్ ద్వారా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, నోముల భాస్వరెడ్డి, కళ్లెం సాయిలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాండు రెడ్డి, ఉపాధ్యక్షులు వంగూరి రవి, స్వామి, శ్రీధర్ గౌడ్, గోపి, దోసాపాటి రవి ఆయనతోపాటు నివాళులు అర్పించారు.



## ఇసుక, ఇటుక ధరలపై సమీక్ష

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మెటీరియల్ సప్లై విషయంలో అధిక రేట్లకు కాకుండా పేదవారు నిర్మించుకునే ఇంటి విషయంలో తక్కువ ధరకు మెటీరియల్ సప్లై చేయాలని మండలంలోని ట్రేడర్స్ మరియు మేస్త్రీలతో సమావేశాన్ని ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఇసుక రవాణా తక్కువ ధరకు సరఫరా చేయాలని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ త్వరగా పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ దశరథ, ఏఈ కిరణ్, హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, ట్రేడర్స్ యజమానులు ఇటుక బట్టి యజమాని, మేస్త్రీలు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్సులు నడపాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దిల్ షుఖ్ నగర్ డిపో మేనేజర్‌ను ఫోన్ ద్వారా కోరారు. శనివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బిజిలి కుమార్ మర్యాదపూర్వకముగా కలిసి విద్యార్థులు ప్రయాణికుల కోసం పోచంపల్లిహైదరాబాద్ మధ్య అదనపు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. పోచంపల్లిలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంటనే ఆయన స్పందించి దిల్ షుఖ్ నగర్ డిపో డిఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఊరుకునేది లేదని చెప్పడం జరిగిందనీ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మెటీరియల్ సప్లై

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మెటీరియల్ సప్లై చేయాలని నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని మండల తహసిల్దారు పి.శ్రీనివాస్ రెడ్డి, ఎండిఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డిలు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ సప్లయర్స్ ఇటుక సిమెంట్ ఇనుము యొక్క ధరలలో పెరుగుదల లేకుండా ప్రభుత్వము మంజూరైన సమయానికి ఏ ధరలు అయితే నిర్ణయించారో దానికి అనుగుణంగానే మెటీరియల్ సప్లై చేసేటట్టుగా సమావేశంలో మెటీరియల్ సప్లయర్స్ లకు సూచనలు సలహాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరారు అధికారులు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జి సాజీద్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్ సప్లయర్స్ తదితర అధికార సిబ్బంది పాల్గొన్నారు.





## నిత్యాన్నదానం అభినందనీయం

**ప్రజాపక్షం/కోదాడ:** గత పదకొండు సంవత్సరాలుగా మాలధారులకు నిత్య అన్నదానం నిర్వహించం అభి నందనీయమని మండల పరిధి కూడిపూడి మాజీ ఎంపీ టీసీ శంకర్‌శెట్టి కోటేశ్వరావు అన్నారు. పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిధానంలో పట్టణ ప్రముఖ న్యాయవాది, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గాలి శ్రీనివాసనాయుడు, తన సోదరుడు గాలి రమేష్‌నాయుడు జ్ఞాపకార్థం శనివారం ప్రారం భించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బణోత్ సీతారాం సింగ్, రంగాగురుస్వామి, కంచుకోముల సైదలు గురు స్వామి, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన సుంకోజు ఈశ్వరమ్మ అనా రోగ్యం తో బాధపడుతూ మృతి చెందారు. నిరుపేద కుటుం బాన్ని చెందినవారు కావడంతో సమాచారం తెలిసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తన ఫౌండేషన్ ద్వారా రూ.5,000ఆర్థిక సహాయం అందజే శారు. వెలివేర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మొంథా తుఫాన్ ప్రభా వంతో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.30వేలు అందించి ఆదుకోవా లని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండ లంలోని గూడూరు గ్రామంలో అకాల వర్షాలకు నేల కొరిగిన వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లా డారు. దెబ్బతిన్న పొలాలకు ఎకరాకు రూ.10వేలు ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హామి ఇచ్చి నప్పటికీ వ్యవసాయాశ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయకపోవడాన్ని చూస్తుంటే ప్రభుత్వాన్ని రైతులను ఆదుకునే ఆలోచన లేదని అర్థమవుతుంద న్నారు. పంట దెబ్బతిని రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే కనీసం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులుకాని అధికా రులు కాని పరామర్శించి ధైర్యం చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసా యాధికారులచే తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.30వేలు అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, రవీం దర్, మధు, కోటిరెడ్డి, నాగేశ్వర్‌రావు, సత్యం, వెంకటే శ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో బాలునాయక్ అన్నారు. ఇటీవల టీజీపీఎ స్సీ ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యనభ్యసిం చిన పూర్వ విద్యార్థి కొండపర్తి సత్యవేద 269వ ర్యాంక్ సాధించి వనపర్తి జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీ సర్‌గా నియమితులయ్యారు. శనివారం సత్యవేదను స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్య క్రమానికి ఎంఈవో బాలునాయక్ హాజరై సత్యవేదను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. మిర్యాలగూడకు చెందిన విద్యార్థిని గ్రూప్ 1 ఉద్యోగం సాధించడం గర్వకారణమన్నారు. జీవి తంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. సత్యవేదను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని కష్టపడి చదివి ఉన్నత స్థానా లకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ట్రస్మా పట్టణ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సి పాల్ కెకె.జయరాజన్, పాఠశాల డైరెక్టర్ కె.జెస్సీజ యరాజన్, హెచ్ఎం సుజయ్, సత్యవేద తల్లిదం డ్రులు కృష్ణమాచారి, శ్రీదేవి, ఐబిటీ హెడ్ ఎరగాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ కళాశాలగా ఎన్‌జి కళాశాల ఎంపిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ నాగార్జున(ఎ న్‌జి) కళాశాల జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌ను నిర్వహించే అవకాశం లభించడం పట్ల కళాశాలకు గౌరవం పెరిగిందని కళాశాల ప్రిన్సిపాల్, వికసిత్ భారత్ చైర్మన్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు నోడల్ కళాశాలగా నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎంపిక చేయబడింది అని అన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ అన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖ ఆధ్వర్యంలో,యువతను జాతీయ చైత న్యంతో సన్నద్ధం చేయడానికి ఈ యూత్ పార్లమెంట్ పోటీలు దేశవ్యాప్తంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి లలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. రిజిస్ట్రే షన్ చేసుకునే చివరి నవంబర్ 10 తేదీ వరకు చేసు కోవచ్చని 18 నుండి 25 సంవత్సరాలు ఉండాలని ప్రతి అభ్యర్థి 3 నిమిషాల ప్రసంగం ఇవ్వాలని సూచించారు. తెలుగు,హిందీ లేదా ఇంగ్లీష్ భాషలలో మాట్లాడవచ్చని ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి పది మందిని ఎంపిక చేస్తారని ఆపై జాతీయ స్థాయికి వెళ్తారన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఫార్మసిస్ట్ మృతి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ముందు నుండి వెళుతున్న బైక్‌ను వెనుకాల వస్తున్న మరోక బైక్ ఢీకొనడంతో ముందు ఉన్న బైక్‌ను నడుపు తున్న వ్యక్తి మృతి చెందిన సంఘ టన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గేటు సమీపాన ఉన్న పెట్రోల్ పంపు వద్ద జరిగింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం పెద్దతండాకు చెందిన రమావత్ మధు(25) కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆపోలో ఫార్మసిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగానే శుక్రవారం రాత్రి తన విధులు ముగిం చుకొని రాత్రి 11 గంటలకు తన బైక్‌పై తన స్వగ్రామం అయిన పెద్దతం డాకు వెళుతుండగా కొల్‌ముంతల్ పహాడ్ గేటు వద్దకు రాగానే అతి వేగంతో వెనకాల నుండి వచ్చిన బైక్ మధు బైక్‌ను ఢీకొనడంతో కింద పడడంతో అతని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అంబు లెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తర లించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ ప్రమాదం పై మృతుడి భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.



## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మెటీరియల్ సప్లై

**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా పేదలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మెటీరియల్‌ను సప్లై చేయాలని ఎంపిడివో చండీ రాణి మెటీరియల్ సప్లైయర్లకు సూచించారు. శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధి చిన ఇటుక, సిమెంట్, ఇసుము ధరలలో పెరుగుదల లేకుండా ప్రభుత్వం ఏ ధర నిర్ణయించారో దానికి అనుగు ణంగానే మెటీరియల్ సప్లై చేయాలని నిబంధనలు ఉల్లం ఘిస్తే సప్లైయర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐ తేజం రెడ్డి, తహశీల్దార్ హరికృష్ణ, ఎంపివో సలీం, అధికారులు, సప్లైయర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత అందించారు

**ప్రజాపక్షం/డిండి;** చేతులు కలిపి... తోటి స్నేహితురాలికి పదవ తరగతి స్నేహితులతో కలిసి చేయూత అందించారు. డిండి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 20052006లో జటమోని అనిత విద్యను అభ్యసించింది. ఇటీవల అనిత అనారోగ్యంతో మరణించడం జరిగింది. అనిత పిల్లలకు రూ. 70వేలు తోటి క్లాస్‌మెంట్స్ అందరూ కలిసి అందించారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.





## పేదింటి బిడ్డను ఆదుకోవడమే లక్ష్యం

**ప్రజాపక్షం/మోతె :** ప్రతి పేదింటి బిడ్డను ఆదుకోవడమే ప్రజాపా లన ప్రభుత్వ లక్ష్యమని కోదాడ శాసనసభ్యులు నల్లమాద పద్మా వతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో మోతె మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మందికి రూ. 11 లక్షల 25 వేల విలువ గల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యం వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పి పుల్లారావు, కిసాన్ సెల్ కోఆర్డినే టర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసి డెంట్ పులి ఈదయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వ పల్లి గణేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అక్రమ శిశువుల దత్తత బాల్య వివాహాలపై అవగాహన



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మాడుగులపల్లి సెక్టార్ మండలం దామరచర్ల ప్రాజెక్టు నందు శనివారం సెక్టార్ మీటింగ్ నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్, సిడబ్ల్యుసి తరపున లీగల్ ఆఫీసర్ వెంకన్న పాల్గొని అక్రమ దత్తత పిల్లల అమ్మకాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి అని అంగన్వాడి టీచర్లకి అవగాహన కల్పించారు. రెండవ మూడవ కాన్పు గర్భిణీలను గుర్తించి గ్రూప్స్‌ల ప్రకారం హోం విజిట్ చేసే తల్లులకి అవగాహన కల్పించి పాత పద్ధతి కాకుండా మిషన్ వాత్సల్య ద్వారా పిల్లలని ఆన్లైన్లో అప్లై చేసుకుని గవర్నమెంట్ కి రూ.6000 డిడి కట్టి ప్రాసెస్ కంప్లీట్ అయి పాప తీసుకునే టైంలో 50000 డిడి కట్టి కోర్టులో లీగల్ గా తీసుకోవాలని చెప్పారు.అప్పుడు భవిష్యత్తులో ఎలాంటి ప్రాబ్లమ్స్ రావు అని నాకు లెక్క తెలియట్లేదు ప్రజలకు అవగాహన కల్పించాలి. కార్యక్రమంలో ఐసిపిఎస్ కౌన్సిలర్ రమణి, సూపర్వై జర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశా లలో శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మిర్యాలగూడ ఆధ్వర్యంలో అవగాహన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ బ్యాంకింగ్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేములపల్లి బ్రాంచ్ మేనేజర్ కే.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సైబర్ నేరాలు,డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన కలిగి ఉండలన్నారు.అనంతరం సైబర్ నేరాలు వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిష్కారాలు అనే అంశంపై కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీనాసుజాత,ఉపాధ్యాయులు, ప్రసాద్,ఎస్. రవీందర్,డి.రవీందర్, సిఎఫ్ఎల్ బృందం మాతంగి అనిల్ కుమార్, పి.సైదులు, సిహెచ్. రాధా పాల్గొన్నారు.





## నల్లగొండ డిసిసి అధ్యక్ష పదవి బిసిలకు ఇవ్వాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: త్వరలో నియామకం చేపట్టబోయే డీసీసీ జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేసి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జెండాలు మోసి పార్టీ బలోపేతానికి కృషి చేసింది బీసీలు అయినప్పటికీ పదవులు అనుభవించేది మాత్రం వేరే సామాజిక వర్గానికి చెందిన వారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా లేకున్నా ఏ పదవి ఆశించకుండా పార్టీలోనే కష్టకాలంలో ఉన్న బీసీలకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్



ప్రజాపక్షం/డిండి; ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డిండి వాగు నుండి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ప్రతాప్‌నగర్ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ శనివారం తెలిపారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

ప్రజాపక్షం/గుండాల; ప్రతి రైతు తమ పశువులకు ప్రభుత్వం అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశువులకు వచ్చే సీజనల్‌వ్యాధుల నుండి రక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి సుమారు 182 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకాల విషయంలో రైతులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా పశువులకు టీకాలు వేయించి వాటిని రక్షించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాల స్సెంటర్ చైర్మన్ పబ్బ రమేష్, గోపాలమిత్రులు కిష్టయ్య,శ్రీను, నరేష్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.



# పశు పోషణే నిరంతర ఆదాయానికి మార్గం



ప్రజాపక్షం/కోదాడ రూరల్ : పశుపోషణే నిరంతర ఆదాయానికి మార్గంగా మారిందని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ దాచేపల్లి శ్రీనివాస రావు అన్నారు. శనివారం మండలంలోని అద్లూరు గ్రామంలో శ్రీసత్యసాయి సేవా సమితి, పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశుపోషకులు పశువుల యాజమాన్యంలో మెళుకువలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే నష్టాలు భరించాల్సి వస్తుందని చెప్పారు. గేదె లేదా ఆవు దూడను ఇచ్చిన 45 రోజులకు తిరిగి సూడి మోయాలని, అలా సంవత్సరంలో ఒక దూడ, పాడి మాసాలు పాడిలో పశువులు ఉంటేనే పశుపోషణ లాభసాటి అన్నారు. ట్రస్ట్ అందించిన పశు ఔషధాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేసి, ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పి పెంటయ్య శిబిరానికి హాజరైన పశువులను పరీక్షించి గుర్తించిన లోపాలకు చికిత్సలు నిర్వహించారు. శిబిరంలో హాజరైన మొత్తం 125 పశువులు, 206 గొర్రెలకు ఖనిజ లవణ మిశ్రమం, కాల్షియం టానిక్, లివర్ టానిక్, నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు పశువైద్యాధికారి డాక్టర్ సిరిపురపు సురేందర్, కోదాడ మండల పశువైద్యాధికారి డాక్టర్ బి మధు, సత్యసాయి సేవా సమితి సభ్యులు ఇరిగేషన్ ఇఇ లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, రవితేజ, సాయికృష్ణ, నాంచారయ్య, హరి పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం శనివారం జరిగిన సిఐటియు మండల మహాసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నిత్యావసర ధరలకు కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ పై ప్రభుత్వాలు వసూలు చేస్తున్న 70 శాతం టాక్స్‌ని రద్దుచేసి రూ.50 లోపే పెట్రోల్ అందించాలని అన్నారు. మహాసభ మండల కన్వీనర్ కూరెళ్ళ కిష్టయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముందు ఆత్మకూరు మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అన్నింటి పైన జీఎస్టీ విధించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై మాత్రం జీఎస్టీ విధించలేదని ప్రశ్నించారు. ఈ మహాసభకు ముందు సిఐటియు జెండా సీనియర్ కార్మికుడు మేడే యాదయ్య జెండావిష్కరణ చేయగా ఈ మహాసభలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొంపల్లి జ్ఞానేశ్వర్, రాగటి శ్రీను నాయకులు సుధగాని రమేష్, కల్వల లక్ష్మయ్య, నరసింహ, లలిత, లక్ష్మి, సైదులు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/మర్రిగూడ: వరసగా కురుస్తున్న వర్షాలకు పత్తి పంట, వరి ధాన్యం పూర్తిగా తడిచిపోయి ఎర్రబారి దిగుబడి సగానికి తగ్గిపోవడం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ , ఈదుల భిక్షం రెడ్డి కోరారు. ఇటీవల సిసిఐ కేంద్రాలు జిల్లా కలెక్టర్ ప్రారంభించినప్పటికీ పత్తి12 శాతానికి మించకుండా తీసుకురావాలని కొర్రీలు పెడుతూ ఉన్నారు. కాబట్టి తేమ 20 శాతానికి పెంచి రైతులను కాపాడాలని అన్నారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటలను అందించి వరికి ఎకరానికి 30 వేల ఖర్చు పత్తికి 50 వేల ఖర్చు అవుతుందన్నారు. ఈ పంటలు ఈ వర్షాల కారణంగా సగం దిగుబడే రావడం జరుగుతా ఉంది కాబట్టి ప్రభుత్వం వెంటనే సిసిఐ కేంద్రాలలో పత్తిని కొనాలని అన్నారు. కాపాసా స్లాట్ బుకింగ్ నీ వెంటనే తొలగించాలని లేని పక్షంలో రైతుల తోటి ఆందోళనకు దిగుతామన్నారు.సంతోష్ నగర్ వయా మర్రిగూడ నల్లగొండ బస్సును సాయంత్రం 4 గంటలకు,5 గంటలకు వచ్చే బస్సును నిలిపివేయడం జరిగింది మునుగోడు నియోజకవర్గంలోని చండూరు,మర్రిగూడ మండలాల నుండి వెళ్లే బస్సు రాకపోవడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది జరుగుతా ఉంది. ఈ బస్సులలో ప్యాసింజరు బస్సు నిండా వెళ్లేవారు ఆర్టీసీ అధికారులు కావాలని ఈ బస్సును నిలిపివేయడం జరిగింది. వెంటనే నడిపించాలని కోరారు.

# వట్టికోట జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/నకిరేకల్ :ప్రజల్లో విద్యాపరమైన చైతన్యం తేవడానికి, సామాజిక స్పృహను రగిలించ దానికి జీవితమంతా కృషిచేసిన వట్టికోట అల్వార్ స్వామి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మరో గ్రంథాలయ ఉద్యమ కర్త కస్తూరి ప్రభాకర్ అన్నారు. నకిరేకల్ మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాలలో జరిగిన వట్టి కోట ఆల్వార్ స్వామి జయంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ప్రముఖ ప్రజావాగ్గేయకారుడు అంబటి వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో లేదు గ్రంథాలయ ఉద్యమాన్ని మరొకసారి నడపవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ కవి రచయిత బందారు శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల గురువుల పట్ల తల్లి దండ్రుల పట్ల గౌరవంతో మెలగాలన్నారు. గ్రంథాలయ ఉద్యమకారుడు శీల అవిలేను మాట్లాడుతూ పుస్తకాన్ని నమ్ముకుంటే జీవితంలో ఉన్నత స్థానాన్ని అలంకరించవచ్చు అన్నారు.





## పదవులతో పనేం లేదు ప్రజా సేవే లక్ష్యం

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ నుండి చౌటుప్పల్‌కి వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సర్వేల్ నుండి అల్లం దేవి చెరువు గ్రామం వరకు డోజర్ సహాయంతో గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేయించారు. ప్రజాసేవ లక్ష్యంతో ఉన్నవారికి పదవుల అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లమల్ల యువసేన అధ్యక్షుడు శ్రీ రామోజి హరి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నరసింహ, పగిళ్ల శ్రీను, ఎల్లంకి నరసింహ, పగిళ్ల కృష్ణ, ఎల్లంకి జంగయ్య, నలపరాజు మహేష్ వడ్డేపల్లి రాజు, చిలక రాజు అనిల్, బోయ అనిల్, సుర్వి భాస్కర్ పాల్గొన్నారు.

## సోమయాజుల 'కందాల సోయగాలు' పుస్తకావిష్కరణ



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు రచించిన సోమయాజుల కందాల సోయగాలు అనే పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ మంత్రిప్రగడ భరతారావు ఆవిష్కరించారు. శనివారం హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలోని మంత్రిప్రగడ శ్రీనివాసరావు ఇంటి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ సుందర రామయ్య పుస్తకాన్ని పరిచయం చేశారు. మహాభారతంలో మహాకవి తిక్కన్న రాసిన కందపద్యాలలోని గొప్పతనాన్ని రేఖా మంత్రంగా వివరించడం బాగుందన్నారు. అనంతరం రచయితను పలువురు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, పుప్పాల కృష్ణమూర్తి, పుప్పాల మట్టయ్య, ఎంఎ గఫ్ఫార్, కాసర్ల వెంకటేశ్వర్లు, మంత్రిప్రగడ శ్రీకాంత్, హనుమంతరావు, రాఘవరావు, మధుమతి, అనుపమ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూరు మండల పరిధిలోని నాంచారి పేటకు చెందిన మహమ్మద్ కరీం శుక్రవారం సాయంత్రం ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న హైదరాబాదులోని నాగోల్ సుప్రజ హాస్పిటల్ సౌజన్యంతో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం కరీం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, పైళ్ల సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ శర్మ, శిగ అంజయ్య, మాజీ సర్పంచ్ కల్లూరి సత్యనారాయణ, గంధమల్ల గిరిపాల్గొన్నారు.

## 15న ప్రత్యేక లోక్ అదాలత్

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,ప్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం నిమిత్తం ఈనెల 15 న ప్రత్యేక లోకాదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మొదటి అదనపు జిల్లా జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.సంపూర్ణ ఆనంద్‌తెలిపారు.అందువల్ల జిల్లాలోని కక్షిదారులు ఈ నెల 15 న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో వారి పెండింగ్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

# కంకర పరిచి ఏడాది కావస్తున్నా బిటి చేయరా?

**అధ్వానంగా వావిలికోల్ వడ్డెర గూడెం రోడ్డు..**
**కనికరించని కాంట్రాక్టు, చొరవచూపని ప్రజాప్రతినిధులు**

**ప్రజాపక్షం/డిండి;** ఈ ఊరికి వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. వర్షాలు తాకిడికి, రోడ్లన్నీ బురద మయమై, కంకర పూర్తిగా కొట్టుకు పోయి రోడ్డుపై మడుగులు ఏర్పడి రాకపోకలకు వీలు లేకుండా అధ్వానంగా డిండి మండలంలోని వావిలికోల్ వడ్డెరగూడెం రోడ్డు మారింది. కాంట్రాక్టర్ కంకరపరచారు మళ్ళీ ఆ దిక్కున కూడా మొకం చూడకుండా చాటేసారు. గ్రామస్థులు నిత్యం రోడ్డుపై అవస్థలు పడుతుంటే ఇక ఆ గ్రామ ప్రజలు హైదరబాద్‌లో ఉంటే వారు సొంత ఊరికి రావాలంటే పండగైనా, అవసరాలకైనా, తమ ఊరికి పోవాలన్నా కష్టాలు తప్పడం లేదు. ఈరోడ్డు మీదుగా వడ్డెరగూడెం, బ్రాహ్మణపల్లి తండాకు, బ్రహ్మణపల్లికి వెళ్ళే మార్గం కావడంతో వాహనదారుల పరిస్థితి వర్ణనాతీతం. కంకర పరచి సంవత్సరం కావస్తున్న సదరు కాంట్రాక్టర్ కనికరించకపోగా, ప్రజాప్రతినిధులు మాకేం పట్టనట్లు సమస్య మాది కాదుకదా అనే చందంగా వ్యవహరిస్తున్నారు. గతంలో సైతం వడ్డెరగూడెం ప్రజలు, యువకులు, మహిళలు ఓర్సు ముత్యాలు ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. పలు మార్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమైన అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎంఎల్ఏ స్పందించి మా గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం హాస్యాస్పదం**

డిండి మండలంలోని వావిలికోల్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామానికి బిటి రోడ్డు నిర్మించాలని, కంకర పరిచి, బిటి వేయడం మరిచారని దీనివల్ల ప్రజలు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ఎంతో మంది వాహనదారులు కిందపడి గాయాల పాలయ్యారని నిరసన వ్యక్తం చేసి, పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం హాస్యాస్పదం అని బిఆర్ఎస్ వడ్డెరగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వడ్డెరగూడెం, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా ప్రజలు ప్రధాన రహదారి అయిన వడ్డెరగూడెం రహదారిని బిటి రోడ్డు వేసేలా స్థానిక ఎంఎల్ఏ బాలునాయక్ చొరవ చూపి వీలైనంత త్వరగా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ముత్యాలు కోరారు.



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు శనివారం మధిర మున్సిపాల్టీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయమయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాల్టీలోని హనుమాన్‌కాలనీ, ముస్లింకాలనీలను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరుగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్య పరిష్కారానికి టౌన్ మ్యాప్‌లను పరిశీలిస్తూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రైయిన్లు రోడ్లు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాల్టీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కన్పించకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్‌డ్రైన్లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజి ప్రణాళికలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్అండ్‌బి డిఇ శంకర్, తహశీల్దార్ రాంబాబు, కమీషనర్ సంపత్‌కుమార్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు**





**ప్రజాపక్షం/వైరా:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ గురుస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకొని ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది గద్ద నీరజ, సునీత, ఆది రజిని, నాగమణి, జయశ్రీ, దుర్గ, రామకృష్ణ, కాంగ్రేస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, గొల్లపూడి కృష్ణారావు, శానిటేషన్ అధికారి వీరన్న, ఏఈవో రాజేష్, పలువురు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, పబ్బోజు అండాలమ్మ, ఎల్లోజు వెంకటేశ్వర్లు చారి, కుటుంబాలకు శనివారం ఆలేరు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మైపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఆకుల బాలరాజ్, కోట జాన్సన్, సేవాదళ్ అధ్యక్షులు పాముల రాజు, కూరెళ్ళ బాలకృష్ణ, వడపర్తి సత్యనారాయణ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపిపి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం గులాబీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ పాల్గొన్నారు.

# ధ్యానాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 18వ వార్డులో శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను సన్మానించారు. మాజీ కౌన్సిలర్ వీరమోని అంజిగౌడ్, మాజీ వైస్ ఎంపిపి సుభాష్‌గౌడ్, రవికుమార్, రాజు, కృష్ణ, చంద్రమౌళి, జానీబాబా, తులసిరాం, మధు, బాబా, రాములు, లక్ష్మ ణ్, లోకేష్, ఇద్దిరాములు, శ్రీను, వెంకట్ పాల్గొన్నారు.

# చింతలపాలెం వ్యక్తి అదృశ్యం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** చింతలపాలెం గ్రామానికి చెందిన మేడతి ఆంజనేయులు (36) తండ్రి పున్నయ్య అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం గ్రామానికి చెందిన మేడతి ఆంజనేయులు ఈనెల 30న మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఇంట్లో కోదాడకు వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని, బంధువులను వాకబు చేసినా ఎటువంటి సమాచారం లేకపోవడంతో తేది.31.10.2025 న అతని భార్య మేడతి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కోదాడ రూరల్ సిఐ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పైన తెలిపిన వ్యక్తి ఎవరికి అయినా కనిపించినట్లయితే చింతలపాలెం ఎస్ఐ సందీప్ రెడ్డి సెల్ 8712686047, కోదాడ రూరల్ సిఐ సెల్ 8712686010కు తెలియజేయాలని కోరారు.

# సిపిఐ మండల కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/చండూరు :** నవంబర్3న సిపిఐ మునుగోడు నియోజకవర్గ స్థాయి మండల కార్యవర్గ సభ్యుల సమావేశం తో పాటు కౌన్సిల్ సమావేశం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నర్సింహ్మా భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేయనైనదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య తెలిపారు. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం హాజ రవుతున్నందున సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని రామలింగం కోరారు.

# కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**ప్రజాపక్షం/ మధిర :** కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మధిర బోడేపూడి భవనంలో శనివారం మధిర సిఐటియు మండల మహాసభ చావా పద్మ, సృజన, అన్నం వెంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు పర్చాలని, పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును మార్చుకోకపోతే భవిష్యత్‌లో కార్మికులతో ఉద్యమాలు చేపడుతామని అన్నారు. అదేవిధంగా ఖమ్మంలో జరిగే సిఐటియు జిల్లా మహా సభను జయప్రదం చేయాలని, ఖమ్మం జిల్లా సిఐటియు కార్యాలయ ప్రారంభానికి కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ ఉచ్చులో మధిర వ్యాపారి..!



**- రూ.9.20 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు**
**- మధిరలో వరుస సంఘటనలతో వ్యాపారుల్లో ఆందోళన**

**ప్రజాపక్షం/ మధిర :** ప్రస్తుత సమాజంలో అందిపుచ్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కొందరు ఈజీ మని కోసం అడ్డుదారులు వెతుకుతూ సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను టార్గెట్‌గా పెట్టుకుని వారి ఖాతాల్లో నుండి డబ్బులను కాజేస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి. మధిరలో కూడా వరుస సంఘటనలతో వ్యాపారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మధిర పట్టణంలోని ఓ వ్యాపారి సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి తన ఖాతాలో ఉన్న డబ్బును పోగొట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. మధిర పట్టణానికి చెందిన వ్యాపారికి శుక్రవారం రాత్రి ఒక లింకు రావడంతో దానిని ఓపెన్ చేయటంతో తన అకౌంట్‌లో రూ.9.20లక్షలు డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చిందని, దీంతో ఆందోళన చెందిన సదరు వ్యాపారి స్థానిక పోలీసులను ఆశ్రయించగా సైబర్ నేరగాళ్లు చేసిన పనిగా ధృవీకరించారు. దీంతో బాధిత వ్యాపారి శనివారం ఖమ్మం సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఫోన్లకు మనకు తెలియకుండా వచ్చే మెసెజ్‌లు, లింకులను, యాప్‌లను ఓపెన్ చేయవద్దని స్థానిక పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ

**విగ్రహం ఆవిష్కరణకు రానున్న రంగా తనయుడు రాధా**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నేడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుపనున్నట్లు సత్తుపల్లి మున్నూరు కాపు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా విగ్రహాల సమూహం వద్ద వంగవీటి మోహన రంగా ఏడు అడుగుల కాంస్య విగ్రహాన్ని రంగా తనయుడు విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధా ఉదయం 10 గంటలకు ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు రంగిశెట్టి చంటి కాలినేని సాయి, తోట గణేష్ బాబు, పెద్దిరెడ్డి పురుషోత్తం, నల్లాకుల సూరిబాబు, బత్తుల రాంబాబు, హరి, కురిసేట్టి హరి మూలగుండ్ల అప్పారావు తదితరులు తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం సత్తుపల్లి మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమం జరగనుందని వారు వివరించారు. ఆవిష్కరణకు ముందు భారీ కార్ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలి




**- 15న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**
**- ఎస్‌పి రోహిత్ రాజ్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారులను సమన్వయం పాటిస్తూ పోలీస్ అధికారులు సత్వరమే కృషి చేయాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. ఈమేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజీపడదగ కేసులు ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులు ఈనెల 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీపడటమే ఉత్తమమైన మార్గమని వివరిస్తూ పరిష్కారం దిశగా తీసుకెళ్లాలన్నారు. క్రిమినల్ కేసుల్లో కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా కన్విక్షన్ రేటును పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారుల సలహాతో ముందుకు సాగాలన్నారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే సక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కేసుల పరిష్కారం విషయాల్లో ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, డిఎస్‌పిలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కాంటాలో తేడాలు..!

**వే బ్రిడ్జి నిర్వాహకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఓ రైతు ధాన్యం ను వే బ్రిడ్జి వద్ద కాంటా వేయగా తేడా వచ్చింది. రైతులను మోసం చేస్తున్న నిర్వహాకుల పై బాధిత రైతు స్థానిక పోలీసే స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలం లోని మాధాపురం గ్రామానికి చెందిన కె. గోపిరెడ్డి అనే రైతు తను పండించిన ధాన్యం ను నేలకొండపల్లి మండలం లోని ఓ వ్యాపారికి విక్రయించాడు. మొత్తం 253 బస్తాలు విక్రయించాడు. వాటిని కాంటా వేయించేందుకు మండలం లోని ఓ వేబ్రిడ్జి వద్ద కాంటా వేయించారు. అక్కడ 23,440 కేజీలు తూక వచ్చింది. దీంతో రైతుకు కాంటాలో తేడాలు అనిపించింది. అనుమానం తో సిబ్బంది ని నిలదీయగా....నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటంతో మరో చోట కాంటా వేయించుకోమని చెప్పటంతో చేసేది లేక మండలం లోని ఓ రైస్ మిల్లు వద్ద కాంటా వేయించాడు. మిల్లు వద్ద 26,370 కేజీలు కాంటా వచ్చింది. అంటే రైతు కు 2,930 కేజీలు తేడా వచ్చింది. దీంతో రైతు అగ్రహం వ్యక్తం చేసి వే బ్రిడ్జి నిర్వహాకులు మోసం పై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు స్థానిక పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై సంతోష్ ను వివరణ కోరగా....ఫిర్యాదు పై విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు.

# ముగ్గురు మహిళలపై బ్లేడ్‌తో దాడి

**ప్రజాపక్షం/భద్రాచలం :** మద్యం మత్తులో ఓ యువకుడు ముగ్గురు మహిళలపై బ్లేడ్‌తో దాడి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణంలోని సుందరయ్య నగర్‌కు చెందిన ఖాసీం మద్యం మత్తులో తన అత్త అమీదా అనే మహిళపై బ్లేడ్‌తో దాడికి చేయడంతో గొంతు తెగి రక్తం వస్తుండగా అమీద సోదరి ఫాతిమా అడ్డు వెళ్లి ఆపేందుకు ప్రయత్నించగా ప్రక్కనే ఉన్న కర్రతో బలంగా ఆమె తలపై మోదడంతో తల పగిలింది. అదే క్రమంలో అక్కడే ఉన్న అతని భార్య జాస్మిన్‌పై కూడా కర్రతో దాడి చేయగా ఆమెకు కూడా బలమైన గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన ప్రభుత్వం ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మైనర్ బాలికపై అత్యాచారం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మైనర్ బాలికపై ఇద్దరు మైనర్ బాలురు ఒక మేజర్ యువకుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం ఇద్దరు మైనర్ బాలురు మేజర్ అరవింద్ ముగ్గురు కలిసి మైనర్ బాలిక ఇంటికి వెళ్లి మీతమ్ముడికి ఏదో జరిగిందని చెప్పి మైనర్ బాలుడు ఇంటికి తీసుకెళ్లారు. అక్కడు ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. వీరిపై ఫోక్సో, గ్యాంగ్ రేప్ సెక్షన్ల తో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మధిరలో 'మీ సేవ' నిర్వాహకుని నిర్వాకం

**- ఓ ప్రైవేట్ ఆసుపత్రి పేరుతో ఫేక్ జనన నివేదికలు..?**

**ప్రజాపక్షం మధిర :** మధిరలోని మీ సేవా నిర్వాహకునిపై ప్రజల నుండి అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అక్రమ సంపాదనే ధ్యేయంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రి పేరుతో ఫేక్ జనన నివేదికలతో బర్త్ సర్టికెట్ల కోసం ఆన్‌లైన్ చేస్తూ అధికారులను తప్పుదొవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు పదుల సంఖ్యలో ఫేక్ జనన నివేదికలు తీసుకున్నట్లు సమాచారం. ఓ బర్త్ సర్టిఫికెట్ నిమిత్తం అధికారులు వెరిఫికేషన్‌కి వెళ్లగా జనన నివేదిక ఫేక్ అని తేలడంతో సంబంధిత మీసేవా నిర్వాహకున్ని అధికారులు మందలించినట్లు తెలిసింది. గతంలో కూడా ఈ మీసేవా నిర్వాహకుడిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. మీసేవా సెంటర్ శాంక్షన్ అయింది ఒక చోట నిర్వహించేది మరోక చోట అని, అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా నిర్వాహకుని తీరు మార్చుకోవటం లేదని అనేక విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న మీసేవా నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శాంతికి గోల్డ్ మెడల్



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్ల సమీపంలోగల అమ్మపాలెం పంచాయతీ పరిదిలోని విజయ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగానికి చెందిన విద్యార్థిని ఎం శాంతి జెఎన్‌టియుహెచ్ గోల్డ్ మెడల్ సాధించింది. 202425 విద్యాసంవత్సరానికి గాను ప్రకటించిన గోల్డ్ మెడల్ జాబితాలో గోల్డ్ మెడల్ కు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఉషాకిరణ్‌కుమార్ కళాశాల వైస్ చైర్మన్ మాట్లాడుతు ఆమె కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శమని కొనిడాయాడారు. విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, సిఎస్‌ఎం విభాగాధిపతి సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆయేషా, డీన్ డాక్టర్ డి శ్రీనివాసరావు, ఏఓ డాక్టర్ ఫరీద్‌బాబా, వివిధ విభాగాధిపతులు శాంతిని అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో వివాహిత దుర్మరణం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్రం సంపూర్ణ (45) వివాహిత దుర్మరణం చెందింది. వివరాలిలా ఉన్నాయి... పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద బైక్ పై వెళుతున్న దంపతులను లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో భార్య మృతి చెందగా భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం సంపూర్ణ, గుర్రం వెంకట దాసుగా గుర్తించారు. గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రావికంపాడు గ్రామం నుండి జీనుగు మల్లి బైక్ పై వెళుతుండగా లంకపల్లి గ్రామం వద్ద వెనక నుండి లారీ ఢీకొట్టడంతో భార్య గుర్రం సంపూర్ణ లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ శ్రీనివాస్, మసీద్ భాషా ఘటన స్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కుమారుడు ఫిర్యాదుతో ఎస్సై కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీని వీఎం బంజర్ పోలీస్ స్టేషన్ తరలించారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం




**-సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం కావాలని ఇండస్ హాస్పిటల్ వైద్యులు రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం మంచికంటి భవన్‌లో సిపిఎం ఖమ్మం టూటౌన్ కమిటీ బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నెలనెలా ఉచిత మెడికల్ బిపి, షుగర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపుకు హాజరైన రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా ఉండడం వల్ల చిన్న వయస్సులోనే పెద్ద పెద్ద అనారోగ్య సమస్యల బారీన పడుతున్నారని ఆయన తెలిపారు. ఒక్కోసారి ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన ప్రాణం దక్కదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని డాక్టర్ రమేష్‌రెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని బిపి, షుగర్ తగ్గడానికి ఆయిల్ ఫుడ్, జింక్ ఫుడ్ తగ్గించాలన్నారు. ఆహారం కూడా బాగా నమిలి తినాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై. విక్రం తదితరులు ప్రసంగించగా ప్రముఖ వైద్యులు బారవి, జయశ్రీ,